జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి గురువారం 7 మే 2026 సంపుటి : 16 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పథకాల లబ్ధి చేకూర్చే బాధ్యత అధికారులదే



- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ
- 310 మంది లబ్ధిదారులకు 3.10 కోట్ల చెక్కులు
- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
- ఇప్పటికే లబ్ధిదారులకు 439 ఇళ్ళు మంజూరు
- మరో నెలలో 500 ఇళ్ల మంజూరుకు సన్నాహాలు

**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే ప్రజా పాలన అని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం గడ్డమల్లయ్యగూడా, గుణగల్ పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలతో పాటు మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇతర అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు. ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని అర్హులందరికీ చేకూర్చేలా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ఎప్పుడు ముందుండాలని అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి విషయంలో తనకు ఎవరు ఫిర్యాదు చేసిన ఏ అధికారిని ఉపేక్షించబోమని, పనిచేసే అధికారుల్ని గౌరవిస్తామని అధికారులు అంతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తామని వారికి భూములు లేకపోతే ప్రభుత్వ భూముల్లో పట్టాలిచ్చి పేదలను ఆదుకొనే మహత్తర కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని చెప్పారు. ఇప్పటికే మండలంలో మండలంలో 439 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మరో నెలలో 500 ఇండ్లు మంజూరు కోసమై సన్నాహాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథరెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో రాధారాణి, సర్పంచులు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి సీపీ సుమతి
# స్పెషల్ ఆపరేషన్

- వస్తావా రేటెంత అంటూ ఐపీఎస్ అధికారిణి సుమతికి వేధింపులు
- దిల్‌సుఖ్‌నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్
- కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్న ఐపీఎస్ అధికారి సుమతిని చుట్టుముట్టిన పోకిరీలు
- అర్ధరాత్రి 12 గంటల నుంచి 3.30 వరకు సాగిన స్పెషల్ ఆపరేషన్
- 40 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పట్టుబడ్డ వారంతా విద్యార్థులు, ఉద్యోగులే.. ఇందులో పలువురు గంజాయి మత్తులో ఉన్నట్లు సమాచారం



హైదరాబాద్ మే 6 ( ప్రజా జ్యోతి ) : భాగ్యనగరంలో మహిళల భద్రతపై పోలీసు శాఖ కీలక చర్యలు చేపడుతోంది. హైదరాబాద్ నగర మహిళా పోలీస్ కమిషనర్ సుమతి స్వయంగా ఫీల్డ్‌లోకి దిగి నిర్వహించిన సీక్రెట్ ఆపరేషన్ సంచలనంగా మారింది. దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నిన్న(మంగళవారం) అర్ధరాత్రి ఆపరేషన్ చేపట్టారు. - మిగతా 6లో



# సభ విజయానికి సమన్వయం కీలకం

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- మోదీ సభకు చేవెళ్లలో వాల్ పెయింటింగ్ ప్రచారం

**చేవెళ్ల మే 06 (ప్రజా జ్యోతి):**
ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ విజయానికి కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్లలో నిర్వహించిన వాల్ పెయింటింగ్ కార్యక్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు తరలివచ్చేలా గ్రామ, మండల స్థాయిలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మాణిక్య రెడ్డి, శర్వలింగం, డాక్టర్ వైభవ్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గణేష్ నాయకులు పాల్గొన్నారు.



## ఈ నెల 8,9న అట్టహాసంగా
# హెచ్‌జేఎఫ్ ప్రదర్శన



**సోమాజిగూడ,మే6(ప్రజాజ్యోతి) :**
భారత్‌లోనే అత్యంత ప్రభావవంతమైన ట్రేడ్ షో హైదరాబాద్‌లో జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జ్యువెలరీ, పెర్ల్ అండ్ జెమ్ హెచ్ జె ఎఫ్ ఫెయిర్ 18వ ఎడిషన్ మే 8 మరియు 9 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్నారన్నారు. ఈ భారీ ప్రదర్శనలో 350 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 750కి పైగా బ్రాండ్‌లు పాల్గొననుండగా, సుమారు 8,000 మందికి పైగా వ్యాపారులు హాజరవుతారని అంచనా. ఈ ఈవెంట్‌లో అత్యంత ప్రధాన ఆకర్షణ 'జ్యువెలరీ రిటైల్ సింపోజియం, రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ కోసం దేశంలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ భారీ రిటైల్ కేంద్రీకృత సమావేశం, పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి అర్థవంతమైన చర్చలకు ఒక మైలురాయిగా నిలవనుందన్నారు. రిటైల్ వ్యాపారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ రెండు రోజుల సింపోజియంలో, 20 మందికి పైగా ప్రముఖ పరిశ్రమల నాయకులు నాలుగు ప్రత్యేక ప్యానెల్ చర్చల ద్వారా తమ అనుభవాలను పంచుకోనున్నారు. ఈ ఈవెంట్ గురించి యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ మేము రూపొందించిన జ్యువెలరీ రిటైల్ సింపోజియం, ముంబై జవేరి బజార్ పెవిలియన్, అవార్డులు మరియు గుర్తింపు కార్యక్రమాలతో పాటు ప్రత్యేక వ్యూహాత్మక సోర్సింగ్ జోన్‌లు, కేవలం వ్యాపార వేదికను మాత్రమే కాకుండా, అంతకంటే మించిన విలువను అందించాలనే మా నిబద్ధతను తెలియజేస్తాయి" అని పేర్కొన్నారు. ఈ హెచ్‌జేఎఫ్ 2026 ప్రదర్శన, వస్తువులను సేకరించే అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది. ఇందులో భాగంగా ముంబైకి చెందిన 25 మందికి పైగా ప్రముఖ ఆభరణాల తయారీదారులను దక్షిణ భారత మార్కెట్‌కు పరిచయం చేస్తూ 'జవేరి బజార్ పెవిలియన్'ను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, 'మెషినరీ పెవిలియన్' కొనుగోలుదారులకు తయారీ పరికరాలను అందుబాటులో ఉంచనుండగా, 'క్యాడ్ డిజైనర్ జోన్' డిజిటలైజేషన్ మరియు కస్టమైజేషన్ కోసం అవసరమైన యంత్రాలను ప్రదర్శించనుంది. వీటితో పాటు, వెండి ఆభరణాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు 'సిల్వర్ పెవిలియన్' మరియు సంప్రదాయ హస్తకళల కోసం ప్రత్యేకంగా 'ఫిలిగ్రీ పెవిలియన్'లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# కాంగ్రెస్ యువ నేత దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం

- తెలంగాణ హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం
- ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు



**శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ కాంగ్రెస్ యువ నేత, టీపీసీసీ అధికార ప్రతినిధి దూడం వెంకట రమణకు అరుదైన గౌరవం లభించింది. సుదీర్ఘ కాలం పార్టీలో వివిధ విభాగాల్లో సేవలు అందించిన ఆయనకు... తెలంగాణ రాష్ట్ర హండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో ఆయన చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఈ గుర్తింపు లభించిందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశాయి. అయితే, ఈ సందర్భంగా దూడం వెంకట రమణ మాట్లాడుతూ... ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితర పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గురువారం 7 మే 2026రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు - ఎమ్మెల్యే బీఎంఆర్





**యాలాల్ (మే06) ప్రజా జ్యోతి:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు.యాలాల్ మండలం అక్కంపల్లి గ్రామంలో ఐకేపీ అగ్గనూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.మధ్యవర్తుల ద్వారా అమ్మకం చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం రైతులకు అనుకూలంగా మద్దతు ధరలను అందిస్తున్నదని తెలిపారు. దొడ్డు రకం వరికి క్వింటాల్‌కు రూ.2,389/-సన్నాల రకానికి రూ.500/- బోనస్‌తో కలిపి సరైన ధర లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ పట్లోళ్ల నర్సిములు,యాలాల్ సహకార సంఘం మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్,మొగులప్ప వివిధ గ్రామల సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.ద

## పెండ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులకు ఆశీస్సులు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**యాలాల్ (మే06) ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో గౌరారపు వెంకటప్ప (చిరంజీవి) గారి కుమారుడు నరేష్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు యాలాల్ సర్పంచ్ శివయ్య మండల కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి,వార్డ్ సభ్యుడు గడ్డం బస్వరాజ్ గౌడ్,సభ్యురాలు మలిగేరి నర్సమ్మ,సభ్యుడు శేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపోల్ నాగయ్య, సహాయ కార్యదర్శి గొల్ల చందు, గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు మారుతి, బుర్జపూరి నర్సిములు, గొల్ల యాదప్ప,జోగు నర్సిములు ముదిరాజ్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వివాహ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా మాజీ కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ



**యాలాల్ (మే 06) ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో వెంకటప్ప (చిరంజీవి)కుమారుడు నరేష్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా మాజీ కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభా రాజురెడ్డి, 11వ వార్డ్ సభ్యురాలు మలిగేరి నర్సమ్మ, కార్యదర్శి హైమద్ రాజాక్ తదితరులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ మే06(ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండల్ జీవన్గిమాజీ ఎంపిటిసి గడ్డంహరిసుధన్ రెడ్డి, కుమార్తె ప్రసన్న (కీర్తి ) తాండూర్ పట్టణంలో భవాని ఫంక్షన్ హాల్లో గురువారం పెళ్లి వేడుకలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైలం రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరాజ బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి,కేశవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునీందర్ రెడ్డి,రంగారెడ్డి, సర్పంచ్ పాండురంగ రెడ్డి, నరేందర్ రెడ్డి, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మాణిక్ రావు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**బషీరాబాద్ మే 6 ప్రజా జ్యోతి :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వి, బాలరాజ్ తండ్రి శామప్ప కంసాన్పల్లి (బి) ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34 కె 3452, ట్రాలీ నెంబర్ టీఎస్ 34 హెచ్ 9297 నెంబర్ గల ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్మాయి వాగు నుండి ఇసుక కంసాన్పల్లి విలేజ్ కి వస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని అనుమతులు అడగగా లేనియెడల అట్టి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# రైతులు దళారులను ఆశ్రయించొద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- గోనూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం
- సోనామా సూరి పండించిన రైతులకు రూ 500 బోనస్
- పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన ప్రభుత్వం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు మే 6 ప్రజా జ్యోతి :-** రైతు సంక్షేమ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగొద్దు అనే ఉద్దేశంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరి కి మద్దతు ధర కల్పించి రైతులకు అవసరమైన మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. బుధవారం రోజు తాండూరు మండలం గోనూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కోటం మేఘమాల, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని రైతుల అందరికీ కూడా అందుబాటులో ఉండేలా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం మద్దతు ధర ఇస్తూ వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా రైతులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని చెప్పారు. ప్రస్తుతం కేంద్రాలలో దాని వికరిస్తే సకాలంలో డబ్బులు రావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, నాగప్ప, ఉదయ భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లప్ప,వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, డీసీఎంఎస్ అధికారులు సలాం, చెన్నయ్య, స్థానిక నాయకులు జర్నప్ప, శ్రీహరి, కరుణానిధి, ప్రభాకర్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నాన్న నన్ను క్షమించు

- భార్యతో పాటు తండ్రికి వీడియో కాల్ చేసిన మృతుడు
- రుక్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య
- శోకసంద్రంలో బంధువులు కుటుంబ సభ్యులు





**పెద్దేముల్ మే 6 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రేగొండి గ్రామంలో ఓ విచారకరమైన ఘటన చోటు చేసుకుంది. బుధవారం రోజు ఉన్నట్లుండి ఓ యువకుడు రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్ పట్టాలపై ఉండి వీడియో కాల్ చేసి అందరిని భయభ్రాంతులకు గురిచేశాడు. నాన్న నన్ను క్షమించు అంటూ తండ్రి, బార్య, బంధువులకు వీడియోకాల్ చేసి తాను రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటున్నాట్లు చెప్పడంతో ఆ ఇంట్లోని అందరు ఆందోళనకు గురైన ఘటన వెలుగు చూసింది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రుక్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని పట్టాలపై విగతజీవిగా పడిపోయిన మృతుడిని చూసిన స్థానికులు రైల్వే హెడ్ కానిస్టేబుల్ వీరేశం కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు చెప్పారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలం రేగొండి గ్రామానికి చెందిన కోలుకుందె శరత్ (30) సంవత్సరాల యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. యువకుడు ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడు అనే విషయంపై ఆరా తీస్తూన్నట్లు రైల్వే పోలీసులు చెప్పారు. ఆత్మహత్య చేసుకునేందుకు ముందుగానే నిర్ణయించకున్న శరత్ తన తండ్రి వెంకటయ్యకు వీడియోకాల్ చేసి తాను చనిపోతున్నాను నాన్న అందుకు నన్ను క్షమించండని చెప్పినట్లు గుర్తు చేశారు. అలాగే మృతుడి భార్య విజయలక్ష్మి, బంధువులకు కూడ వీడియోకాల్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పినట్లు రైల్వే పోలీసులు వివరించారు. శవాన్ని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం కోసం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే

### వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**యాలాల్ (మే06) ప్రజా జ్యోతి:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సూచించారు.యాలాల్ మండలం అక్కంపల్లి గ్రామంలో ఐకేపీ అగ్గనూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.మధ్యవర్తుల ద్వారా అమ్మకం చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం రైతులకు అనుకూలంగా మద్దతు ధరలను అందిస్తున్నదని తెలిపారు. దొడ్డు రకం వరికి క్వింటాల్‌కు రూ.2,389/-సన్నాల రకానికి రూ.500/- బోనస్‌తో కలిపి సరైన ధర లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ పట్లోళ్ల నర్సిములు,యాలాల్ సహకార సంఘం మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్,మొగులప్ప వివిధ గ్రామల సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ పీఐసి కమిటీ చైర్మన్ గా ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు



**పెద్దేముల్ మే 6 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ కోఆపరేటివ్ సొసైటీ పిఐసి కమిటీ చైర్మన్ గా ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గత నాలుగు నెలల క్రితం సహకార సంఘాల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం సొసైటీల చైర్మన్ పదవులతో పాటు డైరెక్టర్ల పదవులను రద్దు చేసింది. తాజాగా సహకార సంఘాల సొసైటీ చైర్మన్లకు పిఐసి కమిటీలుగా ప్రస్తావిస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్ర సహకార సంఘం కమిషనర్ పిఐసి కమిటీలను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డివై నర్సింలు, ఉప సర్పంచ్ ప్రసాద్,మాజీ ఎంపిటిసి విద్యాసాగర్, సహకారం సంఘం పిఐసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం







- దళారులను నమ్మి మోసపోవద్దు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ మే 6 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యము అమ్ముకోవాలని అన్నారు .దళారులను నమ్మే మోసపోవ ద్దని సూచించారు. దొడ్డు రకం కింటాలుకు రూ.2.389, సన్న వడ్ల రకానికి రూ.500 బోనస్ మద్దతు ధర అందిస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిత రాఘవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రాజవర్ధన్ రెడ్డి, ఏపీఎం పద్మారావు, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, ఓబి అధ్యక్షులు, విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్ రావు, నాగేష్, నర్సింలు డాక్రా మహిళలు అధ్యక్షురాలు ఐకెపి సిబ్బంది మంగమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- బీజేపీ ఎండోమెంట్ రాష్ట్ర సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి



**చేవెళ్ల, మే 06(ప్రజా జ్యోతి):** ధార్మిక భావాలను దెబ్బతీసేలా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక సెల్) రాష్ట్ర సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన "జై శ్రీరామ్ అంటే పైసలు వస్తాయా" అన్న వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు అనవసర వివాదానికి దారి తీసినట్లుగా ఆయన పేర్కొన్నారు. బుధవారం చేవెళ్లలో మీడియాతో మాట్లాడుతూ... మంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు. మంత్రి స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకలు చేపడతామని స్పష్టం చేశారు.

# పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

– సిపిఐ కార్యవర్గ సభ్యుడు రామస్వామి

– పేదల నడ్డి విరుస్తున్న మోడీపై సిపిఐ ఆగ్రహం

**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో పేద ప్రజల జీవితం దెబ్బతింటోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి ఏం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంధన ధరలు



విపరీతంగా పెరిగి పేదలపై భారంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "వికసిత్ భారత్ అంటే ధరల మీద ధరలు పెంచడమేనా?" అని ప్రశ్నించారు. ధరల పెరుగుదలతో పేదరికం, నిరుద్యోగం పెరిగాయని, ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. రైతులు, కూలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబాలను పోషించడం కష్టమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం, సిపిఐ జిల్లా నాయకులు వడ్ల సత్యనారాయణ, ఎండి మక్బూల్,వడ్ల మంజుల, రామన్నగూడ గ్రామ కార్యదర్శి పాపయ్య భవన నిర్మాణ రంగ కార్మికులు మల్లయ్య, వెంకయ్య, యాదమ్మ, నర్సింలు, వెంకటమ్మ, రాజు, శేఖర్, శివ తదితరులుపాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటా

– కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి

– ఇబ్రహీంపల్లిలో 3 ఫేజ్ కరెంట్ ప్రారంభం



**చేవెళ్ల, మే 06 (ప్రజా జ్యోతి):** ఇబ్రహీంపల్లి వాసులను చాలాకాలంగా వేధిస్తున్న విద్యుత్ సమస్యలకు చెక్ పడింది. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 3 ఫేజ్, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి విద్యుత్ శాఖ ఏడి, ఏఈలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డులో తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ముఖ్యంగా రైతులకు ఇబ్బందిగా ఉండేది అన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సహకారంతో 3 ఫేజ్, 24 గంటల విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. ఇకపై విద్యుత్ కోతలు తగ్గి, నిరంతర సరఫరా ద్వారా ప్రజలకు సౌకర్యం కలుగుతుందని, వార్డు అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై మరింత దృష్టి సారిస్తానని కౌన్సిలర్ స్పష్టం చేశారు. వార్డులో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. స్థానికులు ఈ చర్యపై ఆనందం వ్యక్తం చేస్తూ, చాలా రోజులుగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారం కావడంతో ఉపశమనం కలిగిందన్నారు. కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నేత కొలను హనుమంత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షుడు, హెచ్ఏఎల్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్కనాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కొలనుహనుమంత్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ కొలను హనుమంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున, నాయకులు పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతూ, నాయకత్వానికి కార్మిక వర్గం మద్దతును చాటింది.ం

## కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ దేగల సతీష్ బాబు



**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం . కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. కోలన్ హన్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ దేగల సతీష్ బాబు మరియు 277 డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు





**రాజేంద్రనగర్, మే 06 (ప్రజా జ్యోతి):** ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు అన్నారు. సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి అధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగిన నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని, దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు.అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్, డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని, దీనిని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, నాయకులు గిలకరాజు శ్రీను, అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యటనకు శ్రీకారం - పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు జోరుగా సన్నాహాలు!

– బీజేపీ సీనియర్ నాయకుడు వద్దేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు విచ్చేస్తుండడం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మే 10వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మహాసభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి డివిజన్‌లో బీజేపీ శ్రేణులు చురుకుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. సీనియర్ నాయకుడు వద్దేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, వాల్ రైటింగ్ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో సభపై ఆసక్తిని పెంచుతున్నారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు స్వయంగా గోడపై పార్టీ గుర్తును చిత్రీకరిస్తూ ప్రజలను సభకు ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని, తెలంగాణకు కూడా కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం తెలంగాణ అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్షణపల్లి సూర్యారావు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ దేశబత్తుల సుధా రవి, కూకట్‌పల్లి నాయకులు సురేందర్ రెడ్డి, కర్క డాకయ్య, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య యాదవ్, శివరంజని, రూప తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, టీం వి.ఆర్.ఆర్ సభ్యులు పాల్గొన్నారు. సభకు భారీగా జనసమ్మర్దం ఉండే అవకాశమున్నందున, ప్రజలు ముందుగానే చేరుకుని ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం బాచుపల్లిలోని ఆయన నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. స్థానిక నాయకులతో కలిసి హనుమంత రెడ్డి కేక్ కట్ చేయించగా, ఆయనకు కేక్ తినిపించి, శాలువా కప్పి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ "ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తే పార్టీ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రముఖ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మి, గాదే శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొని హనుమంత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా నాయకుల ఐక్యతను చాటిచెప్పాయి.

## ఐకమత్యమే మహాబలం.... కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

: బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి ):** 125 – గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఐకమత్యమే మహాబలమని, కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఇప్పటికే లెనిన్ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పి. రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్. సాయిలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, తారా సింగ్, బోయిని మహేష్, శివ నాయక్, శ్రావణ్, కాలనీ వాసులు జీవి శ్రీనివాస్ యాదవ్, సాంబరాజు, ప్రవీణ్ చారి, శివ నాయక్, భాస్కర్, తౌర్యా నాయక్, సి హెచ్. ప్రసాద్, ఉప్పల రవి,రవీందర్ రెడ్డి, ప్రసాద్, రాధాకృష్ణ,ఆదినారాయణ, గోపి, శ్రీనివాస్ యాదవ్, సత్యం, సాయి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,సురేష్, మహిళా సభ్యులు, దుర్గ, పద్మ, రత్న, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం హనుమాన్ దేవస్థానంలోని శ్రీ ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోని హనుమాన్ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుమారుని హనుమాన్ మాలధారణ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి పూజలో పాల్గొన్నారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ హనుమాన్ మాల ధారణలో ఉన్న స్వాములతో కలిసి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేకం, పూలహారాలు స్వాముల భజన మంత్రాల మధ్య శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు..ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

## HMT నగర్ కాలనీలో 1,10,00000 రూపాయల సిమెంటు రోడ్లు



**ఉప్పల్, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :** హెచ్ఎంటి నగర్ లో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వెల్ఫేర్ సభ్యులతో కలిసి పర్యవేక్షించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ మొత్తం హెచ్ఎంటి నగర్ లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ విన్నపం మేరకు కోటి పది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలియజేశారు. అలాగే హెచ్ఎంటి నగర్ కమాన్ నుండి సిసిఎంబి క్వార్టర్స్ వరకు సి ఆర్ ఎం పి రోడ్లు కూడా మంజూరు చేయించారని తెలియజేశారు ఇంకా ఏవైనా రోడ్లు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే వాటికోసం కూడా ఎమ్మెల్యే తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని తెలియ జేయడమైనదిఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రామ్ కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు యాదగిరి రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ బాల్ రెడ్డి మక్బూల్ కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కుకింగ్ గ్యాస్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం కార్మికుల శాఖ కార్యదర్శి దాసరి హరిచందన



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కుకింగ్ గ్యాస్ డెలివరీ బాయ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు కనీస వేతనాలు, ఈఎస్ఐ––పీఎఫ్ లేకపోవడం, ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వకపోవడం, అక్రమ తొలగింపులు వంటి సమస్యలను తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రెండ్ యూనియన్ సలహాదారులు కమిటీ చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు కమిటీ నాయకులు చామకూర రాజు అధ్యక్షులు నకరికంటి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి అజయ్ రెడ్డి నగేష్ గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు యూనుస్ తదితరులు కలిసి వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్యదర్శి డిస్ట్రిబ్యూటర్లకు నోటీసులు పంపించి, జాయింట్ మీటింగ్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## డిమాండ్ ఉన్న పంటలే సాగు చేయాలి

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్ల రైతు వేదికలో రైతు వారోత్సవం





**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** మార్కెట్‌లో రైతులు డిమాండ్ ఉన్న పంటలనే సాగు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య రైతులకు సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవంలో ఎమ్మెల్యే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలు సాగు చేస్తే రైతులు లాభాలు పొందవచ్చని అన్నారు. మారుతున్న వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతికతను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, పార్థసింహారెడ్డి ఏడీఏ సురేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ఏవోలు, మున్సిపల్ చైర్మన్లు , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కొత్తూర్ కాంగ్రెస్‌కు కొత్త సారథి..

మండల అధ్యక్షుడిగా ఎల్లారం శేఖర్ ఏకగ్రీవ ఎన్నిక



**కొత్తూర్ మే 06 (ప్రజా జ్యోతి):** కొత్తూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎల్లారం శేఖర్ రెడ్డి పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు శేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వం,స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కొత్తూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువవుతానని ఆయన పేర్కొన్నారు.

## ఉప్పల్ లో ఐపీఎల్ సందడి

- సన్రైజర్స్ తో ఆట.. పంజాబ్ తో వేట
- ఇక చూసుకుందాం ఆట
- ఉప్పల్ లో సందడి చేస్తున్న (NRS) ట్రాన్స్పోర్ట్ అధినేత తుప్పర రవీందర్ బృందం
- హాజరైన జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్






**కొత్తూర్ మే 06 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో నేడు సన్రైజర్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ కు కొత్తూరు (చీ=ా) ట్రాన్స్పోర్ట్ అధినేత తుప్పర రవీందర్ బృందం విచ్చేశారు.ఈ కార్యక్రమంలో కర్రోల లక్ష్మయ్య,రాఘవ,నాగేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం..

- అభినందనల వెల్లువ



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియమితులవడం ఆనందదాయకమైన విషయం. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా సేవలందించిన స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన తనయుడు శ్రీరామ్ చక్రవర్తి ఈ కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల మున్నూరు కాపు సమాజంలో హర్షాతిరేకం వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు పార్టీ పట్ల అంకితభావం, ప్రజలతో మమేకమై పనిచేసే తత్వం, సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ఈ పదవికి ఆయన ఎంపిక కావడం విశేషం. మున్నూరు కాపు సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ శుభ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## మంచి మనసున్న డాక్టర్ ఆలేటి శ్రీనన్న



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నకిరేకల్‌లో ఆటో ప్రమాదంలో గాయపడిన బాలుడిని గమనించిన డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్ వెంటనే స్పందించి, తన వాహనంలో ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నాగోల్ పవన్ సాయి హాస్పిటల్‌కు పంపించారు.

# అల్వీన్ కాలనీ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట

# - చెత్త, మట్టి తొలగింపుపై దశలవారీ చర్యలు

- అల్వీన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అల్వీన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉన్న అల్వీన్ కాలనీ ఫేజ్--2, పాపమ్మ బస్తీ కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమాలు వేగం పుంజుకుంటున్నాయి. డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా స్థానిక సమస్యలను గుర్తించి, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ సమస్యలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారని వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఇప్పటికే అల్వీన్ కాలనీలో చెత్త, మట్టి తొలగింపు పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ “కాలనీల్లో పరిశుభ్రత కోసం దశల వారీగా చర్యలు తీసుకుంటాం. అన్ని ప్రాంతాల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తాం” అని హామీ ఇచ్చారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి, బస్తీలకు వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను రోడ్లపై, నాళాల్లో లేదా చెరువుల్లో వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని హెచ్చరించారు. అలాగే, జీహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి పనిచేసి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, వెంకట్ రెడ్డి తదితర నాయకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన కాలనీ -- ఆరోగ్యకరమైన జీవనం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# గంగపుత్ర కార్పొరేషన్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌లను వెంటనే ప్రకటించి నిధులు విడుదల చేయాలి

- గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర డిమాండ్




**బోయిన్ పల్లి, మే 6.(ప్రజా జ్యోతి):** గంగపుత్ర కార్పొరేషన్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌లను వెంటనే నియమించి తగిన నిధులు విడుదల చేయాలని గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర కార్యాలయం నుండి ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వివిధ కులాలు, వృత్తుల కార్పొరేషన్‌లకు చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌ల నియామకాలకు సంబంధించిన జీవోలు విడుదల చేసినప్పటికీ, గంగపుత్ర కార్పొరేషన్‌ను విస్మరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర చొరవ తీసుకొని గంగపుత్ర కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్‌లను నియమించి నిధులు మంజూరు చేయాలని కోరారు.గంగపుత్ర కార్పొరేషన్ అనేది కులానికి సంబంధించిన ప్రత్యేక కార్పొరేషన్ కావడంతో రాజకీయాలకు అతీతంగా సమాజ సేవలో ఉన్న వ్యక్తులను చైర్మన్‌లుగా నియమిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అదేవిధంగా ఇటీవల విడుదల చేసిన కుల గణన సర్వేలో తెలంగాణకు చెందిన గంగపుత్ర (బెస్త, గూండ్ల) కులం పేరుకు బదులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన “అగ్నికుల క్షత్రియ” పేరును చేర్చడంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు సంబంధించిన వృత్తి చిహ్నం స్థానంలో క్షత్రియ చిహ్నాన్ని ఇవ్వడం, గంగపుత్రుల సంప్రదాయ వృత్తిని నిర్వహించే వర్గాల గుర్తింపును తగ్గించే విధంగా చర్యలు జరుగుతున్నాయా అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్ర సమాజానికి న్యాయం చేసి, వారి గుర్తింపు, హక్కులు, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

సిడి తండ సర్పంచ్ గబ్రు చౌహాన్

నందిగామ నూతన మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ ను సిడి తాండ సర్పంచ్, పాలకవర్గం తో కలిసి సన్మానం






**కొత్తూర్ మే 06 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని సిడి తండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా దేపల్లి కుమారస్వామి గౌడ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ తో పాలకవర్గం కలిసి నందిగామ నూతన మండల అధ్యక్షుడు కుమార స్వామి గౌడ్ ను వారి నివాసంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ నిబంధనలకు లోబడి పని చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, నందిగామ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మహేందర్ రెడ్డి హాజరు -- వధూవరులకు ఆశీస్సులు



**చేవెళ్ల మే 06 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం మల్లారెడ్డిగూడ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబంలో జరిగిన వివాహ వేడుకలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో చేవెళ్ల నాయకులు షేరి పెంటారెడ్డి, శంకర్పల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గడ్డం వెంకట్ రెడ్డి, యాది రెడ్డి, గణపురం రఘువీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కానామెట్టు ఈదులకుంట చెరువును కబ్జా నుంచి రక్షించాలి :

- ఆర్డీవో కి వినతి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు



**శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఆర్డీవో రాజేంద్రనగర్ కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది తక్షణమే ప్రభుత్వ భూములను రక్షించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు.కానమెట్టు ఈదులకుంట చెరువు ఆరు ఎకరాల ఐదు కుంటలు. చెరువును సెల్లార్ కొట్టి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టబోతున్న ఎస్విఎన్ కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువు పై కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి,సెల్లార్ తవ్వకాల వంటి నిర్మాణాలు చేపట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చెరువు వంటి ప్రజా ఆస్తిని నాశనం చేయడం వల్ల గ్రామ ప్రజల జీవనాధారంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. చెరువు పై జరుగుతున్న అక్రమ కబ్జాలను వెంటనే నిలిపివేయాలని,ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని అధికారులను కోరారు. చెరువు పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకుని ప్రజా ఆస్తిని రక్షించాలని డిమాండ్ చేశారు.చెరువులు గ్రామాల జీవనాడులు. అవి నాశనం అయితే రైతులకు సాగునీరు అందక పంటలు దెబ్బతింటాయి, భూగర్భ జలాలు తగ్గిపోతాయి. కాబట్టి చెరువుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని సిపిఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ఈ రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు యాదవ్ సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి తుప్పాకుల రాములు ఏ ఐటియుసి మండల అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్ మండల సహకార దర్శి కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ప్రజా ఆస్తులను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత చెరువు కబ్జాలను వెంటనే తొలగించాలి!

## ఘనంగా మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, స్నేహితులు



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా శివకుమార్ ను కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల విష్ణు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్ పరశు రామ్, పోసాల రాజు, సోహన్ రావు, పంతం వెంకటేశ్వర్లు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# "జనగ్రహ బహిరంగ సభ"ను విజయవంతం చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- బిజెపి సన్నాహక సమావేశం

**చేవెళ్ల మే 06 (ప్రజా జ్యోతి):** ఈ నెల 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న "జనగ్రహ బహిరంగ సభ"ను విజయవంతం చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు కె.ఎస్. రత్నం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్యక్షతన పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రత్నం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ముఖ్య వేదికగా ఈ సభ నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఈ సభ మంచి అవకాశమని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రతి గ్రామం, మండల స్థాయిలో సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో భాజపా నాయకులు మోహన్ రెడ్డి, డా. వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్య రెడ్డి, అశోక్, పత్తి సత్యనారాయణ, కరికే శ్రీనివాస్, చీర శ్రీనివాస్, కుమార్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, అభి శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రిషికేశ్, ఉమాశంకర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, విఠల్ రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ కృతి కె. కరంత్ 2026 సంవత్సరపు అన్వేషకురాలు

**లింగంపల్లి,మే 06 (ప్రజాజ్యోతి):** కృతి కె. కరంత్‌ను 2026 రోలెక్స్ నేషనల్ జియోగ్రాఫిక్ ఎక్స్‌ప్లోరర్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించడం పట్ల నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ ఎంతో ఆనందంగా ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, పరిరక్షకురాలు మరియు విద్యావేత్త అయిన కరంత్, భారతదేశపు విస్తారమైన ,వైవిధ్యభరితమైన వన్యప్రాణుల వారసత్వాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా పెట్టుకున్న లాభాపేక్షలేని సంస్థ అయిన సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్ స్టడీస్ కు సీఈఓగా ఉన్నారు. మానవ-వన్యప్రాణుల సహజీవనంలో ఆమె చేసిన పరివర్తనాత్మక కృషికి, భారతదేశంలోని అత్యంత ప్రమాదంలో ఉన్న వన్యప్రాణులను, అరణ్య ప్రాంతాలను రక్షించడంలో ఆమెకున్న నిబద్ధతకు గాను ఆమెను సత్కరిస్తున్నారు.రోలెక్స్ నేషనల్ జియోగ్రాఫిక్ ఎక్స్‌ప్లోరర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అనేది సొసైటీ ప్రదానం చేసే అత్యున్నత పురస్కారాలలో ఒకటి.అన్వేషణ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తూ,మన గ్రహ పరిరక్షణపై ప్రగాఢ ప్రభావాన్ని చూపిన వ్యక్తుల కోసం దీనిని కేటాయించారు.ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని గెలుచుకున్న తొలి భారతీయ అన్వేషకురాలు కృతి.సొసైటీ యొక్క చిరకాల భాగస్వామి అయిన రోలెక్స్ సహకారంతో నిర్వహించే సొసైటీ వార్షిక ఎక్స్‌ప్లోరర్స్ ఫెస్టివల్‌లో ఈ అవార్డును ప్రదానం చేస్తారు.నేషనల్ జియోగ్రాఫిక్ ఎక్స్‌ప్లోరర్‌గా ఉండటంలోని అత్యుత్తమ లక్షణాలకు కృతి ప్రతిరూపం,అని నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ సీఈఓ జిల్ టైఫెంతాలర్ అన్నారు.లో ఆమె నాయకత్వం ద్వారా,ఆమె చేపట్టిన అనేక ప్రతిష్టాత్మక పరిరక్షణ కార్యక్రమాల ద్వారా ,భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలలో, వేలాది మంది యువతలో ఆమె ఒక ఆశాకిరణాన్ని రగిలించారు .విజ్ఞానశాస్త్రం, విద్య,సామాజిక భాగస్వామ్యాన్ని మేళవించడం ద్వారా, కృతి దూరదృష్టితో,సహకారంతో మరియు అత్యంత ఆశాజనకంగా ప్రజలకు, వన్యప్రాణులకు మధ్య ఉన్న సంబంధాన్ని పునర్నిర్మించి, మెరుగుపరిచారు. 21వ శతాబ్దంలో పరిరక్షణను పునర్నిర్వచించడంలో సహాయపడుతున్న ఒక నాయకురాలిని గుర్తించడమే, కృతిని 2026 రోలెక్స్ నేషనల్ జియోగ్రాఫిక్ ఎక్స్‌ప్లోరర్ ఆఫ్ ది ఇయర్‌గా సత్కరించడం.జియోస్టార్ హిందీ ఽ ఇంగ్లీష్ ఇంటర్నేషనల్ ఎంటర్‌టైన్‌మెంట్ బిజినెస్ (స్ట్రీమింగ్, టీవీ ఽ స్టూడియోస్) విభాగాధిపతి అలోక్ జైన్ మాట్లాడుతూ...శతాబ్దానికి పైగా, నేషనల్ జియోగ్రాఫిక్ కథనంలో అగ్రగామిగా నిలుస్తూ,మనం ప్రపంచాన్ని అర్థం చేసుకునే విధానాన్ని తీర్చిదిద్దే అసాధారణ వ్యక్తులు మరియు క్షణాలకు జీవం పోస్తోంది. 2026 రోలెక్స్ నేషనల్ జియోగ్రాఫిక్ ఎక్స్‌ప్లోరర్ ఆఫ్ ది ఇయర్‌గా కృతి కె. కరంత్‌కు లభించిన గుర్తింపు, ఈ గౌరవాన్ని పొందిన మొదటి భారతీయ అన్వేషకురాలు కావడం,భారతదేశంలో పరిరక్షణకు గర్వకారణం. నిజమైన మార్పును తీసుకురావడానికి కథనం, విజ్ఞానం,అన్వేషణల శక్తికి ఆమె నిదర్శనం.ప్రపంచంలోని అత్యంత తీవ్రమైన సవాళ్లపై భారతీయ పరిరక్షకులు ఎలా ముందుండి నడిపిస్తున్నారో ఆమె కృషి స్పష్టంగా చూపిస్తుంది.




# మైక్రో ఫైనాన్స్ కుంభకోణంపై సిట్ ఏర్పాటు చేయాలి

**సోమాజిగూడ,మే6(ప్రజాజ్యోతి) :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న మైక్రో ఫైనాన్స్ కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని అడ్వకేట్ సుబ్బారావు డిమాండ్ చేశారు.ఈ మేరకుసోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రముఖ గాయని మంగ్లీ, శివ చౌహాన్‌ల ప్రమేయంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ కేసులో మంగ్లీ ప్రతిసారీ తప్పించుకుంటున్నారని, శివ చౌహాన్ సంబంధం లేదని చెబుతున్నప్పటికీ గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండ ప్రాంతాల్లో వీరిపై ఇప్పటికే కేసులునమోదయ్యాయని తెలిపారు. బాధితులకు వీరు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగ్లీ ప్రమేయానికి సంబంధించిన వీడియోలు, నిందితులతో కలిసి ఉన్న దృశ్యాలపై వివరణ ఇవ్వాలని కోరారు. ఈ స్కామ్ సొమ్ముతో బినామీ పేర్లపై ఆస్తులు కొనుగోలు చేసినట్టు ఆరోపించారు. ఈ వ్యవహారంలో మేనేజర్ పాత్ర కూడా ఉందని పేర్కొన్నారు. డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ తగిన భద్రత కల్పించలేదని సుబ్బారావు విమర్శించారు. ఈ కేసును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. హైకోర్టు సుమోటోగా స్వీకరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మంగ్లీ చర్చలకు సిద్ధమై బాధితుల బకాయిలు చెల్లిస్తే కేసులు ఉపసంహరించేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేలాది బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది సుబ్బారావు


న్యాయవాది సుబ్బారావు , సెక్యూరిటీ సిబ్బంది మధ్య వాగ్వాదం

**- సుబ్బారావు ప్రెస్ మీట్ కు అనుమతులు లేవు :**

- మైక్రో ఫైనాన్స్ పేరిట భారీ కుంభకోణం జరిగిందంటూ ఆరోపిస్తూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం న్యాయవాది సుబ్బారావు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశానికి హైదరాబాద్ (సోమాజిగూడ) ప్రెస్ క్లబ్ మేనేజ్ మెంట్ కు ఎలాంటి దరఖాస్తు పెట్టుకోవడం కానీ అనుమతులు ఇవ్వడం కానీ జరగలేదంటూ హైదరాబాద్ (సోమాజిగూడ) ప్రెస్ క్లబ్ సెక్యూరిటీ సిబ్బంది సుబ్బారావు ప్రెస్ మీట్ ను అడ్డుకున్నారు. వెంటనే ఇక్కడి నుండి వెళ్ళిపోవాలంటూ న్యాయవాది సుబ్బారావు ను బయటికి పంపే ప్రయత్నం చేసారు. ఈ క్రమంలో న్యాయవాది సుబ్బారావు మరియు సెక్యూరిటీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ అనూహ్య పరిణామంతో న్యాయవాది సుబ్బారావు ప్రెస్ మీట్ మధ్యలో నుండే వెళ్లిపోయారు.

## శేఖర్ రెడ్డి అధ్యక్షతతో మండలంలో నయా జోష్

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- నూతన మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డిని సన్మానించిన ఎర్రోళ్ల జగన్,కాంగ్రెస్ నాయకులు



**కొత్తూర్ మే 06 (ప్రజా జ్యోతి):** శేఖర్ రెడ్డికి మండల అధ్యక్షుడు పదవి ఇవ్వడంతో మండలంలో నయా జోష్ వచ్చిందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డిని సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షుడు పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రజల మద్దతుతో ఈ బాధ్యతలను చేపట్టడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై స్పందించే నాయకత్వం నేటి సమాజానికి అవసరమని ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా పనిచేసే వారికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తీగాపూర్ ఆంజనేయులు,లింగారం సురేష్ గౌడ్,తీగాపూర్ ఉపసర్పంచ్ అండాలు,రాజు, పెబ్బే వార్డు సభ్యులుజనార్ధన్,అంబటి నందు,అంబటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్గా పాండురంగారెడ్డి బాధ్యతలు

- సంతోషం వ్యక్తం చేసిన పాలకవర్గం
- రైతులకు అందుబాటులో ఉంటాం చైర్మన్



**ఇబ్రహీంపట్నం 06 మే ప్రజాజ్యోతి:** ఉప్పరిగూడ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా, ఏదుల్ల పాండురంగారెడ్డి, మరోసారి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గత జనవరి నెలలో పిఎసిఎస్ సంఘం కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది నాటి నుంచి బ్యాంక్ సెక్రటరీతో నిర్వహణ కొనసాగించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం గత పాలకవర్గాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలపడంతో, బుధవారం ఉప్పరిగూడ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్గా ఏదుల పాండురంగారెడ్డి, డైరెక్టర్లతో కలిసి పాలకవర్గం బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా కొనసాగించడం సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలు పరిష్కరించి, రైతులకు కావాల్సిన రుణాలను సకాలంలో అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ఘనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ మే 6(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు మరియు నాయకులు సమక్షంలో జన్మ దిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

**శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ అధ్యక్షతన జోనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ పరిధిలోని అన్ని విభాగాల హెడ్స్ పాల్గొన్నారు.వివిధ విభాగాల మధ్య అంతర్గత సమన్వయం లోపించకుండా చూడాలని, తద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించాలని కమిషనర్ ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం... పౌర సేవల డెలివరీ మరింత సమర్థవంతంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.లక్ష్యాల సాధన.. వార్షిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి విభాగం ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.వర్షాకాల సన్నద్ధత: రానున్న రోజులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ,రోడ్ల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని చర్చించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ తో పాటు వివిధ విభాగాల అధికారులు,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## వడదెబ్బ మరియు వేడి నివారించడానికి "బీట్ ది హీట్"




**బంజారాహిల్స్,మే6(ప్రజాజ్యోతి) :** తెలంగాణలో తీవ్రమైన వేసవి పరిస్థితులు నెలకొని, ఇటీవల హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44ీజ కంటే ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, వడదెబ్బ, వేడి సంబంధిత అనారోగ్యాలు, ముందస్తు హెచ్చరిక సంకేతాలు, ప్రథమ చికిత్స మరియు నివారణ చర్యలపై పౌరులకు అవగాహనకల్పించే లక్ష్యంతో బంజారాహిల్స్ లోని ఏఐజి హాస్పిటల్స్ వారు "బీట్ ది హీట్" అనే ప్రజా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్కఆవశ్యకత గురించి ఏఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ అవగాహన ఉంటే నేరుగా ప్రాణాలను కాపాడగల వైద్య అత్యవసర పరిస్థితులలో వడదెబ్బ ఒకటి. చాలా మంది ఇప్పటికీవేడి సంబంధిత అనారోగ్యాన్ని కేవలం డీహైడ్రేషన్ లేదా అలసటగా భావిస్తారు, కానీ వాస్తవానికి, ఇది మెదడు, గుండె, మూత్రపిండాలు మరియుఇతర కీలక అవయవాలను వేగంగా ప్రభావితం చేయగలదు. ప్రమాద సంకేతాలను ముందుగానేగుర్తించి, బలహీనంగా ఉన్న కుటుంబ సభ్యులను రక్షించుకుని, మొదటి కొన్ని నిమిషాల్లోనే సరైన చర్యలు తీసుకునేలా ప్రజలకు సహాయం చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించుకునే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు వడదెబ్బ తగులుతుంది.ఇది సాధారణ జ్వరం లాంటిది కాదు. జ్వరంలో, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ ఇంకా పనిచేస్తూనే ఉంటుంది; వడదెబ్బలో, ఆ వ్యవస్థ విఫలం కావడం మొదలవుతుంది. శరీర అంతర్గత ఉష్ణోగ్రతప్రమాదకరంగా పెరిగేకొద్దీ, అది మానసిక స్థితిలో మార్పులు, మూర్ఛలు, కుప్పకూలిపోవడం మరియు బహుళ అవయవాల నష్టానికి కారణం కావచ్చు అని అన్నారు. ప్రముఖ ఆరోగ్య సంస్థల వైద్య మార్గదర్శకాల ప్రకారం, చికిత్సలో ఆలస్యం జరిగితే మెదడు, గుండె, మూత్రపిండాలు మరియు కండరాలను వేగంగా దెబ్బతీసే వైద్య అత్యవసర పరిస్థితిగా వడదెబ్బను గుర్తించారు.ఽ

## ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గంజాయి తో పాటు నగదు పట్టివేత

– 2.4 కేజీల గంజాయి, రూ. 35.500 నగదు స్వాధీనం.



**శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ ఆర్టిఏ ఆర్టిఓ ఆఫీస్ వెనుక సైడ్ 1-109/బి/55 ఫ్లాట్ నెంబర్ 302 లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 2.4 కేజీల గంజాయిని ఒక టు వీలర్ ను,రూ. 35.500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బీహార్ కు చెందిన ఎండీ ధనీష్, సూరజ్ కుమార్ మండల్ లను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసిన ఏడుగురిపై 27 ఎన్ డి పి ఎస్ యాక్ట్ పై కేసు నమోదు చేసినట్లు టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు. నిందితులను గంజాయిని నగదును శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.ఖ

## వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం 06 మే ప్రజాజ్యోతి:** మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం, ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మల్ రెడ్డి..... స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా ఏర్పడి, ప్రగతిపథంలో సాగుతున్న అస్మత్ పూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆశీస్సులతో... ప్రజలంతా సుఖశాంతులతో వర్థిల్లాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పల్లెలు పుట్టినిల్లులాంటివని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నమ్మకాలను గౌరవించేలా పండుగలు, ఆలయాల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి నిధులు సమకూర్చిన వెంకటేశ్వర రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు పాండురంగ రెడ్డి, హనుమంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శివకుమార్, ఆలయ నిర్మాణ కర్త వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జంగయ్య, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

అర్ధరాత్రి ఒంటరిగా బస్టాండ్‌కు వెళ్లిన కమిషనర్..



నిన్న అర్ధరాత్రి మహిళా కమిషనర్ సుమతి ఎలాంటి భద్రతా సిబ్బంది లేకుండా సాధారణ మహిళలా దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్‌కు వెళ్లారు. బస్సు కోసం వేచిచూస్తున్నట్టుగా ఉంటూనే అక్కడి పరిస్థితులను గమనించారు. ఆమె పోలీస్ కమిషనర్ అని తెలియని కొందరు యువకులు, పోకిరీలు ఆమెను వేధించినట్లు సమాచారం. రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు ఆమె అక్కడే ఉండి మహిళలు ఎదుర్కొనే వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆపరేషన్‌లో కమిషనర్ సుమతిని సుమారు 40 మంది యువకులు ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిసింది. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులేనని తెలుస్తోంది.

**మూడు రోజులుగా కమిషనర్ నిఘా..**

దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో మహిళల భద్రతపై వరుస ఫిర్యాదులు రావడంతో కమిషనర్ సుమతి మూడు రోజుల పాటు స్వయంగా నిఘా పెట్టినట్లు సమాచారం. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో అనుమానాస్పదంగా తిరిగేవారిని గుర్తించడం, మహిళలను వేధించే యువకులపై నిఘా, రాత్రివేళల్లో భద్రతా పరిస్థితుల పరిశీలన చేపట్టినట్లు తెలుస్తోంది.

**అదుపులో 40 మంది పోకిరీలు..**

పోలీసుల ప్రాథమిక విచారణలో.. కొందరు యువకులు మద్యం మత్తులో ఉండటం, మరికొందరు గంజాయి మత్తులో తిరగడం, రాత్రివేళల్లో మహిళలను ఇబ్బంది పెట్టడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఆపరేషన్ అనంతరం పోలీసులు 40 మంది పోకిరీలను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసులు యువకులను ప్రశ్నిస్తూ.. చదువుకునే వయసులో ఇలాంటి చర్యలు ఎందుకు?, మహిళలను వేధించడం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాల గురించి అవగాహన కల్పించినట్లు సమాచారం.

**హాస్టల్స్ ప్రాంతంగా దిల్‌సుఖ్‌నగర్..**

దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో అధిక సంఖ్యలో హాస్టల్స్ ఉండటంతో రాత్రి వేళల్లో యువకుల సంచారం ఎక్కువగా ఉంటోందని పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ హాస్టల్స్, విద్యార్థుల నివాసాలు ఎక్కువగా ఉండటంతో రాత్రి సమయంలో అల్లరి మూకలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. మహిళల భద్రతపై కఠిన చర్యలుమహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బస్టాండ్లు, మెట్రో స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో షీ టీమ్స్ నిఘా, పెట్రోలింగ్ పెంపు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రాత్రి ప్రత్యేక తనిఖీలను మరింత బలోపేతం చేయనున్నట్లు సమాచారం.

## నూతన ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమం

అసోంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి హిమంత బిశ్వశర్మ రాజీనామా చేశారు. ఈ మేరకు గువాహటిలో లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్యను కలిసి రాజీనామా లేఖను సమర్పించారు. తర్వాత కొద్దినిమిషాలకే హిమంత బిశ్వశర్మ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని హిమంతను, గవర్నర్ కోరారు.

## వర్షాకాలానికి ముందే స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు పూర్తి చేయాలి

-- తుడిమెళ్ల మల్లికార్జున్

**అల్వాల్, మే 6 (ప్రజా జ్యోతి):** మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో కౌకూర్ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నాయని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు అధికారులు చురుకుగా చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో, మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్ మరియు ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి కౌకూర్ కిందిబస్తీ ప్రాంతాన్ని ఈరోజు సందర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, పరిష్కార మార్గాలను చర్చించారు.

ప్రత్యేకంగా వర్షాల సమయంలో తీవ్రంగా నిల్వ అయ్యే వరదనీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, 600 డీఐఏ పైప్‌లైన్‌తో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ అమలుతో కౌకూర్ ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, ఫార్చ్యూన్ అవెన్యూ, గ్రీన్స్ వుడ్స్, హరిప్రియ ఎన్‌క్లేవ్, కిందిబస్తీ మరియు పరిసర కాలనీలు ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వరదనీటి సమస్యలను ఎదుర్కొంటున్నాయని వివరించారు. భారీ వర్షాల సమయంలో కాలనీలు నీటమునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రహదారులు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలానికి ముందుగానే స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను పూర్తి చేసి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని, అలాగే ఈ పనులకు తక్షణమే శాంక్షన్



మంజూరు చేయాలని ఆయన జోనల్ కమిషనర్ మరియు ఇంజినీరింగ్ అధికారులను కోరారు. అదనంగా, ఫార్చ్యూన్ అవెన్యూ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భర్షపేట్ సర్కిల్ నుండి కౌకూర్ బస్ స్టాప్ వరకు రోడ్డు అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో ప్రభుత్వం మరియు స్థానిక నాయకులు కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యాప్రాల్ ఏరియా డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శివరాజ్, అల్లి మల్లేష్, పండు, వల్లపు శ్రీను, బాలరాజ్, భాస్కర్ మరియు శ్రావణ్ పాల్గొన్నారు.

కౌకూర్ ప్రాంత అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ చర్యలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మునిసిపల్ శాఖ అధికారినంటూ డబ్బుల వసూలు

- ఉద్యోగాలు, ప్రమోషన్లు ఇప్పిస్తానంటూ దోపిడి
- పోలీసుల అదుపులో నకిలీ జోనల్ కమిషనర్?
- పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్న బాధితులు

**మేడ్చల్, మే 6 (ప్రజాజ్యోతి):** తాను ఓ అధికారిగా అందరికీ పరిచయమై ఉద్యోగాలు, ప్రమోషన్లు, స్థలాలు ఇప్పిస్తానంటూ డబ్బులు కాజేశాడు. తీరా వాలకం చూస్తే అతడు ఓ నకిలీ అని తెలుస్తోంది. పలువురి సమాచారం ప్రకారం అతను ఒక మామూలు కారు డ్రైవర్.. అయితే అక్రమ సంపాదన కోసం నకిలీ జోనల్ కమిషనర్ గా మారాడు?. తాను జోనల్ కమిషనర్ అని. తాను ఏది చెప్తే అది జరుగుతుందని. పలు టీ స్టాల్స్ ను రోడ్ల పక్కన చిరు వ్యాపారస్తులు వేసుకున్న డబ్బులను అనుమతులు లేవని వాటిని కూల్చివేస్తానంటూ జనాలను భయపెడుతూ అందిన కాడికి దోచుకుంటున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి వృత్తి రిత్య కార్ డ్రైవర్. అయితే అక్రమంగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో శ్రీనకిలీ జోనల్ కమిషనర్ అవతారం ఎత్తాడు. తను సీక్రెట్ గా నియమించబడ్డ జోనల్ కమిషనర్ ను అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు. తాను ఎంత చెప్తే అంతేనని మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ తాను నిరంతరం మాట్లాడుకుంటామని, అంటూ ప్రజలకు మోసపూరిత మాటలను చెబుతూ అందిన కాడికి దోచుకున్నాడు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తన ఇంటికి వచ్చి సీక్రెట్ గా మాట్లాడి వెళ్తారని, సమయం వచ్చినప్పుడు తాను ఎంత పెద్ద అధికారినో బయటపడుతుందని, తాను ఒక సంతకం పెడితే చాలు అక్రమ కట్టడాలను అధికారులు కూల్చి వేస్తారని కనిపించిన వారందరికీ చెప్పుతూ వచ్చాడు. మేడ్చల్ పట్టణం కేఎల్ఆర్ లో ఉన్న టీ స్టాల్స్ అన్ని అక్రమంగా నిర్మించారని తాను అడిగినంత ఇస్తే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయకుండా ఉంటాం అంటూ నమ్మిస్తూ మోసాలకు దిగాడు. అప్పటికే ఓ టీ స్టాల్ యజమాని నుండి రూ. 5 వేలు తీసుకున్నాడు. మరో రూ. 7వేలు కావాలంటూ ఒత్తిడి చేయడంతో సదరు టీ స్టాల్ యజమానికి అనుమానం వచ్చి 100కు డయల్ చేసి మేడ్చల్ పోలీసులకు పట్టించాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు మేము సైతం మోసపోయాం అంటూ ఒకరు ఒకరు బయటకు వచ్చారు. ప్రస్తుతం నకిలీ జోనల్ కమిషనర్ శ్రీకాంత్ పోలీస్ అదుపులో ఉండడంతో బాధితులు పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టారు.





**జిహెచ్ఎంసి సిబ్బందిని సైతం మోసగింపు**

నకిలీ జోనల్ కమిషనర్ శ్రీకాంత్ చేతిలో మేడ్చల్ జిహెచ్ఎంసి సిబ్బంది నరేష్ సైతం మోసపోయినట్లు సమాచారం. ప్రమోషన్ ఇప్పిస్తానంటూ సదరు నకిలీ అధికారి శ్రీకాంత్ మేడ్చల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో పనిచేసే శానిటేషన్ ఫీల్డ్ అధికారి (ఎస్ఎఫ్ఏ) నరేష్ కు పదోన్నతి కల్పిస్తాను అంటూ నరేష్ను తన బుట్టలో వేసుకున్నాడు. అతని వద్దనుండి నకిలీ అధికారి శ్రీకాంత్ రూ. 50 తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా సదరు నకిలీ అధికారి శ్రీకాంత్ పదిమందిలో ఉండగా జిహెచ్ఎంసి కి చెందిన శానిటరీ ఫీల్డ్ అధికారి నరేష్ శ్రీకాంత్ ను సార్ సార్ అంటూ పిలవడంతో జనాలు నకిలీ అధికారి శ్రీకాంత్ నిజమైన అధికారి కవచ్చేనని నమ్మినట్లు తెలుస్తోంది. ఒక జిహెచ్ఎంసి అధికారి సార్ సార్ అని పిలవడం వల్ల జనాలు నకిలీ అధికారిని నిజమైన అధికారిగా భావించినట్లు తెలుస్తోంది. నకిలీ జిహెచ్ఎంసి అధికారి తన వద్దనున్న డమ్మీ ఐడెంటి కార్డులు చూపించినట్లు తెలుస్తోంది. అదుపులో ఉన్న శ్రీకాంత్ ను పోలీసులు లోతుగా విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**పారిశుద్ధ్య కార్మికులకు నకిలీ జోనల్ కమిషనర్ చుక్కలు**

తాను జోనల్ కమిషనర్ ను అంటూ పారిశుద్ధ్య కార్మికుల కు చుక్కలు చూపించినట్లు తెలుస్తుంది. తాను చెప్పినట్లు చెయ్యాలి అంటే రాత్రి 11 గంటల వరకు పారిశుద్ధ్య కార్మికులచే పనులు చేయించినట్లు పారిశుద్ధ్య కార్మికులు ఆరోపిస్తున్నారు. రాత్రి 11 గంటల వరకు రోడ్లను ఓడిపిస్తూ తాను చెప్పే వరకు పనులు చేయాలి లేకపోతే ఉద్యోగాలను తీసేస్తానంటూ బెదిరించారని బాధితులు తెలిపారు. కేఎల్ఆర్ ప్రాంతంలో తాను మారువేషంలో ఉన్న జోనల్ కమిషనర్ ను అంటూ పాన్ డబ్బాల నుండి సిగరెట్లను తీసుకెళ్లడం.. ఇదేమిటి ప్రశ్నిస్తే నేను జోనల్ కమిషనర్ ను.. నన్ను డబ్బులు అడుగుతున్నావా.. మీ సిగరెట్ డబ్బా లేకుండా చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన బాధితులు**

నకిలీ జోనల్ కమిషనర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అన్న విషయం తెలవడంతో బాధితులు పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టారు. పోలీస్ స్టేషన్లో ఒక్కొక్కరు నకిలీ జోనల్ కమిషనర్ చేతిలో ఎలా మోసపోయామో పోలీసులకు వివరించారు. దాదాపు 15 రోజులలోనే తాను జోనల్ కమిషనర్ అని ప్రజలను నమ్మించడం.. వారి వద్ద నుండి దాదాపు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవడం జరిగిపోయింది.

**శ్రీకాంత్ ఫోన్లో నకిలీ ఐడెంటి కార్డులు!**

తాను ఉన్నతాధికారిగా పరిచయమై పలువురికి తన మొబైల్లో తను ఏ స్థాయి అధికారినో అని చూపించుకునేందుకు పలు డమ్మీ ఐడెంటి కార్డులను మొబైల్ ద్వారా పలువురికి చూపించినట్లు తెలుస్తోంది. టెక్నాలజీ విస్తృతంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో ఇప్పటికీ ఇలాంటి నకిలీ వ్యక్తుల చేతులో అమాయకపు ప్రజలు మోసపోతూనే ఉన్నారు. పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానని, గవర్నమెంట్ స్థలాలను తన బాధితులకు రిజిస్టర్ చేస్తానని నమ్మబలికి డమ్మీ ఐడెంటి కార్డుల ద్వారా ఇ ఎలాంటి అనుమానం రాకుండా ప్రవర్తించాడని తెలుస్తోంది.

## లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారు

లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బీజేపీ పరిభాషలో వారిని 'చొరబాటుదారులు' అని పిలవాలా అని ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే లోక్‌సభలో బీజేపీ 140 స్థానాలు కూడా గెలుచుకోలేదని రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. ఓట్ల చోరీతో కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లు, మరికొన్నిసార్లు ప్రభుత్వమే అపహరణకు గురవుతుందని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లోక్‌సభలోని 240 మంది బీజేపీ ఎంపీల్లో దాదాపు ప్రతి 6వ ఎంపీ ఓట్ల చోరీతోనే గెలిచారని చెప్పారు. హరియాణాలో మొత్తం ప్రభుత్వమే చొరబాటుకు గురైందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ జేబులో పెట్టుకున్న సంస్థలు 'రిమోట్ కంట్రోల్'తో నడుస్తున్నాయని ఎన్నికల సంఘంపై పరోక్షంగా విమర్శలు చేశారు. బీజేపీ నేతలు వాస్తవం అంటే భయపడుతున్నారని దుయ్యబట్టారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ఈరోజు 140 స్థానాలు కూడా వారు గెలుచుకోలేరని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

"ఓట్ల చోరీతో కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లు, మరికొన్నిసార్లు ప్రభుత్వమే అపహరణకు గురవుతాయి. లోక్‌సభలోని 240 మంది బీజేపీ ఎంపీల్లో, సుమారు ప్రతి ఆరో ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే తన సీటును దక్కించుకున్నారు. వారిని గుర్తించడం కష్టం కాదు. బీజేపీ సొంత పరిభాషలోనే చెప్పాలంటే మనం వారిని 'చొరబాటుదారులు' అని ముద్ర వేయాలా? ఇక హరియాణా సంగతేంటి? అక్కడ ఏకంగా ప్రభుత్వమే ఒక 'చొరబాటుదారు'గా ఉంది. వారు తమ జేబుల్లో పెట్టుకుని తిరిగే సంస్థలే ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించి దుర్వినియోగం చేస్తున్నాయి. అవన్నీ స్వయంగా 'రిమోట్ కంట్రోల్' ద్వారా నడుస్తున్నాయి. వారికి నిజంగా భయం కలిగించేది సత్యమే. ఎందుకంటే, ఒకవేళ నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే, ఈ రోజు వారు కనీసం 140 సీట్లు కూడా గెలవలేరు." ఇదిలా ఉండగా బంగాల్‌లో ఎవీజ ఓటమిపై కొందరు సంబరపడిపోతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలా సంతోషం వ్యక్తం చేస్తున్న వారిలో కాంగ్రెస్‌కు చెందిన కొందరు నేతలు సైతం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వారంతా ఒక్కటి గుర్తుంచుకోవాలని రాహుల్ సూచించారు. ఇది కేవలం ఒక పార్టీ ఓటమి లేదా గెలుపునకు సంబంధించిన విషయం కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ మాధ్యమంలో రాహుల్ గాంధీ ఓ పోస్ట్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఏకం కావాలని రాహుల్ పిలుపునిచ్చారు. అసోం, బంగాల్‌లో తీర్పును దొంగిలించడం అనేది, భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలనే లక్ష్యంలో భాగంగా బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగని రాహుల్



ఆరోపించారు "కాంగ్రెస్‌లోని కొందరు, అలాగే ఇతరులు, ఎవీజ ఓటమిని చూసి సంబరపడుతున్నారు. వారు ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అసోం, బంగాల్ ప్రజల తీర్పును అపహరించడం అనేది, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసే లక్ష్యంలో దీజీూ వేసిన ఒక పెద్ద ముందడుగు. చిల్లర రాజకీయాలను పక్కన పెట్టండి. ఇది ఏదో ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది భారతదేశానికి సంబంధించిన విషయం."అని రాహుల్? గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, సోమవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బంగాల్?లో బీజేపీ ఘన విజయం సాధించింది. తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించి అధికారాన్ని చేపట్టింది. అటు అసోంలో వరుసగా మూడో సారి అధికారాన్ని కైవసం చేసుకుంది.

## బిజినెస్

### మహీంద్రా రూ.33 డివిడెండ్




**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.5,259.91 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,541.85 కోట్ల లాభంతో పోలిస్తే 48.5 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.42,585.67 కోట్ల నుంచి రూ.54,891.55 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,97,792.78 కోట్ల ఆదాయంపై రూ.18,621.71 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కంపెనీ బోర్డు సమావేశమై రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.33 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

### స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్



**హైదరాబాద్ :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ!




సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ, మే 5: అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**వార్ ఎఫెక్ట్ ఇలా..**


ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది. ముఖ్యంగా హొర్ముజ్ జలసంధిలో రవాణా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో అమెరికా చర్చలు కొంత ఊరటనిచ్చినా.. ఆయా అంశాల్లో ఇరు దేశాల పట్టుదల పశ్చిమాసియాలో నెలకొన్న ఈ సంక్షోభం నివారణకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ఇది చమురు దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌ను కలవరపెడుతున్నదిప్పుడు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్లు పెరిగితే.. దేశీయంగా దిగుమతి బిల్లు 17-18 బిలియన్ డాలర్లు పెరుగుతుంది మరి. అలాగే కరెంట్ ఖాతా లోటు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, ద్రవ్యోల్బణం, ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపు, తయారీ మందగమనం, నిరుద్యోగ సమస్యల వల్ల అంతిమంగా దేశ ఆర్థిక వృద్ధిరేటే బలవుతుందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

**సంక్షోభం ముదిరితే అంతే..: సీఐఐ**

పశ్చిమాసియాలో సంక్షోభం సుదీర్ఘకాలం సాగితే సరుకు రవాణాపై భారీగా ప్రభావం పడుతుందని, ఇంధన ధరలు పెరుగుతాయని, ఇది భారత్‌కు ఆర్థికపరంగా చాలా ప్రమాదకరమని వ్యాపార, పారిశ్రామిక సంఘం సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మేమాని విశ్లేషించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతం దిగువకే పరిమితం కావచ్చన్న అంచనాను పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చారు. కాగా, దేశంలో వ్యాపార నిర్వహణను సులభతరం చేయాలని, న్యాయపరమైన సంస్కరణలను తేవాలని సూచించారు. ఆర్బీఐ ద్రవ్య విధానంపై మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు రుణ లభ్యత మరింతగా పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈ ఆర్థిక సంవత్సరం భారత్‌లో ద్రవ్యోల్బణం 6.9 శాతంగా నమోదు కావచ్చు. దేశ జీడీపీ 0.6 శాతం తగ్గిపోయే వీలున్నది. భారతీయ ఇంధన అవసరాలు దిగుమతుల ద్వారానే ఎక్కువగా తీరుతున్న నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధం ప్రభావితం చేస్తున్నది మరి. సరఫరా తగ్గితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు ఎగబాకడం ఖాయం. ముఖ్యంగా పెరిగే ఎరువుల ధరలు.. రైతుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. పంట సాగు, దిగుబడులు కూడా పడిపోవచ్చు. ఇదే జరిగితే ఆహార ద్రవ్యోల్బణం విజృంభిస్తుంది. తుదకు అన్ని రంగాలు ప్రభావితమై వృద్ధిరేటు పతనమే.

# టాప్ లేపిన రైజర్స్




సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. సొంతగడ్డపై అదిరే బ్యాటింగ్.. సూపర్ బౌలింగ్.. చక్కటి ఫీల్డింగ్‌తో పంజాబ్ కింగ్స్‌పై పంజా విసిరింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. సొంతగడ్డపై నాలుగో విజయం, మొత్తంగా సీజన్‌లో ఏడో గెలుపుతో 14 పాయింట్లు సాధించిన ఆ జట్టు పేఆఫ్స్ బెర్తుకు చేరువైంది. మొదటి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన పంజాబ్‌కు వరుసగా ఇది మూడో ఓటమి. ఈ మ్యాచ్ మొత్తంలో కూపర్ కనోలీ సెంచరీ ఒక్కటే పంజాబ్‌కు సానుకూలాంశం.

సొంతగడ్డపై సన్‌రైజర్స్ అదరగొట్టింది. గత మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమిన్స్ సేన ఆల్‌రౌండ్ ఆటతో సత్తాచాటింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఇషాన్ కిషన్ (55; 32 బంతుల్లో 2x4, 4x6), హెన్రిచ్ క్లాసెన్ (69; 43 బంతుల్లో 3x4, 4x6) అర్ధసెంచరీలకు.. అభిషేక్ శర్మ (35; 13 బంతుల్లో 2x4, 4x6), ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6), నితీశ్‌కుమార్‌రెడ్డి (29 నాటౌట్; 13 బంతుల్లో 2x4, 2x6) మెరుపులు తోడవడంతో మొదట సన్‌రైజర్స్ 4 వికెట్లకు 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఆతిథ్య జట్టు బౌలింగ్, ఫీల్డింగ్ ముందు పంజాబ్ తేలిపోయింది. 7 వికెట్లకు 202 పరుగులు చేయగలిగింది. ఒంటరి పోరాటం చేసిన కూపర్ కనోలీ (107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6) శతకంతో అజేయంగా నిలిచాడు.

కనోలీ 107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6

ఆరంభంలోనే తేలిపోయింది:

ఢిల్లీ క్యాపిటల్స్‌పై 265 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే 236 పరుగుల భారీ లక్ష్యం కష్టమేమీ కాదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పంజాబ్.. స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పదునైన బౌలింగ్.. మెరుగైన ఫీల్డింగ్‌తో సన్‌రైజర్స్ తమ ప్రణాళికల్ని పక్కాగా అమలు చేసింది. పంజాబ్ ఫీల్డర్ల మాదిరిగా సన్‌రైజర్స్ మైదానంలో తప్పులు చేయకపోవడంతో ఆ జట్టుకు మొదటి ఓవర్లోనే కష్టాలు మొదలయ్యాయి. తొలి ఓవర్ చివరి బంతికి ప్రియాంశ్ ఆర్య (1).. రెండో ఓవర్ మొదటి డెలివరీకి ప్రభ్‌సిమ్రన్‌సింగ్ (3) పెవిలియన్ బాటపట్టడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లిద్దరూ మొదటి ఏడు బంతుల్లోనే ఔటవడం పంజాబ్‌ను ఆత్మరక్షణలోకి నెట్టేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో పంజాబ్స్ ఓటమి ఖాయమైపోయింది. కమిన్స్ (2/34), నితీశ్ (1/11), ఇషాన్ మలింగ (1/36) మొదటి నాలుగు ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మొగ్గింది. మార్కస్ స్టాయినిస్ (28; 14 బంతుల్లో 3x4, 2x6) బ్యాట్ ఝుళిపించినా.. అదీ కొద్దిసేపే. అతడిని స్పిన్నర్ శివాంగ్‌కుమార్ (2/45) బోల్తా కొట్టించాడు. అయితే ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో కనోలీ చెలరేగాడు. సూర్యాంశ్ షెడ్గే (25; 17 బంతుల్లో 1x4, 2x6) అతడికి కాసేపు సహకరించాడు. కానీ షెడ్గే ఔటయ్యాక పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కానీ కనోలీ చివరి వరకు ధాటిని కొనసాగించి సెంచరీ పూర్తి చేశాడు. ఓటమి అంతరాన్నీ తగ్గించాడు.

క్లాసెన్ 69; 43 బంతుల్లో 3x4, 4x6


**సన్‌రైజర్స్ పరుగుల పంట**

మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఉప్పల్‌లో తమకు అచ్చొచ్చిన పిచ్‌పై పరుగుల పంట పండించుకుంది. ఫ్లాట్ పిచ్.. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు రెచ్చిపోయారు. పంజాబ్ ఫీల్డర్ల వైఫల్యాలు కూడా తోడవడంతో మరింతగా చెలరేగారు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే సిక్సర్‌తో ఖాతా తెరిచిన అభిషేక్ (35; 13 బంతుల్లో 2x4, 4x6).. యాన్సెన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అభిషేక్ నుంచి స్ఫూర్తి పొందిన ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6) కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఒక బౌండరీతో 16 పరుగులు సాధించాడు. ఫెర్గూసన్ (1/41) బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించిన అభిషేక్.. శ్రేయస్ అయ్యర్ చేతికి చిక్కినా, సన్‌రైజర్స్ జోరు ఆగలేదు. పవర్ ప్లేలో 79/1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన సన్‌రైజర్స్.. 8.1 ఓవర్లలో 100 పరుగుల మైలురాయిని అందుకుంది. పంజాబ్ చెత్త ఫీల్డింగ్ సన్‌రైజర్స్‌కు బాగా కలిసొచ్చింది. ఇషాన్ మూడుసార్లు (9, 18, 20 వ్యక్తిగత స్కోర్ల వద్ద) ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. కనోలీ, ఫెర్గూసన్ సులువైన క్యాచ్‌లను నేలపాలు చేయగా.. ప్రభ్‌సిమ్రన్ స్టంపింగ్ అవకాశాన్ని వదిలేశాడు. క్లాసెన్ 9 పరుగుల వద్ద ఉన్నప్పుడు చాహల్ బౌలింగ్‌లో శశాంక్‌సింగ్ సునాయాస క్యాచ్‌ను విడిచిపెట్టాడు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్న ఇషాన్, క్లాసెన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇషాన్ 28 బంతుల్లో.. క్లాసెన్ 32 డెలివరీలలో అర్ధసెంచరీలు సాధించారు. 17.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 200 పరుగులకు చేరుకుంది. 250 స్కోరు ఖాయమనుకున్న సమయంలో ఫెర్గూసన్, అర్ష్‌దీప్, వైశాక్ చివరి మూడు ఓవర్లలో కట్టుదిట్టంగా బంతులేయడంతో సన్‌రైజర్స్ అనుకున్న దాని కంటే తక్కువ స్కోరేచేసింది. వైశాక్ చివరి ఓవర్లో ఆఖరి బంతికి ముందు స్టేడియంలో ఒక ఫ్లడ్‌లైట్ నిలిచిపోవడంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. అప్పటికే ఆ ఓవర్లో సిక్సర్, ఫోర్ కొట్టిన క్లాసెన్.. చివరి బంతికి క్యాచౌట్ అయ్యాడు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) శ్రేయస్ (బి) ఫెర్గూసన్ 35; హెడ్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 38; ఇషాన్ (సి) సూర్యాంశ్ (బి) అర్ష్‌దీప్ 55; క్లాసెన్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 69; నితీశ్ 29 నాటౌట్; ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) 235; వికెట్ల పతనం: 1-54, 2-84, 3-172, 4-235; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-43-1; యాన్సెన్ 4-0-61-0; ఫెర్గూసన్ 4-0-41-1; చాహల్ 4-0-32-1; విజయ్‌కుమార్ వైశాక్ 4-0-54-1

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ ఆర్య (సి) మలింగ (బి) కమిన్స్ 1; ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) నితీశ్‌కుమార్ 3; కనోలీ నాటౌట్ 107; శ్రేయస్ (సి) కమిన్స్ (బి) మలింగ 5; స్టాయినిస్ (సి) ఇషాన్ (బి) శివాంగ్ 28; సూర్యాంశ్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 25; శశాంక్ (సి) నితీశ్ (బి) సకిబ్ 4; యాన్సెన్ (సి) హర్ష్ దూబె (బి) శివాంగ్ 19; వైశాక్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 202; వికెట్ల పతనం: 1-4, 2-4, 3-23, 4-63, 5-110, 6-119, 7-187; బౌలింగ్: కమిన్స్ 4-0-34-2; నితీశ్‌కుమార్ 2-0-11-1; మలింగ 4-0-36-1; సకిబ్ 4-0-40-1; శివాంగ్ 4-0-45-2; హర్ష్ దూబె 2-0-36-0

# హీరోల యాటిట్యూడ్‌పై వ్యాఖ్యలు.. అల్లు అర్జున్‌ని కాదంటూ రవిబాబు క్లారిటీ



ఘజఱ దీుఎఞ । తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు రవిబాబు మరోసారి వార్తల్లో నిలిచారు. కథ ఏదైనా సరే దానికి వినూత్న ట్రీట్‌మెంట్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత. దర్శకుడిగానే కాకుండా నటుడిగా, నిర్మాతగా కూడా తన ముద్ర వేసిన రవిబాబు.. తాజాగా 'రేజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.రేజర్ మే 8న విడుదలకు సిద్ధమవుతుండగా, ప్రమోషన్లలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. గతంలో ఒక ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ, "ఒక్క హిట్ వచ్చినా హీరోల బాడీ లాంగ్వేజ్ మారిపోతుంది. కళ్లజోడు పెట్టుకుని బిల్డప్పులు కొడతారు" అని వ్యాఖ్యానించారు. వ్యాఖ్యలు నేరుగా అల్లు అర్జున్‌ని ఉద్దేశించి చేసినవేనని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ముఖ్యంగా పుష్ప 2: ది రూల్తో భారీ క్రేజ్ సంపాదించిన అల్లు అర్జున్ ప్రవర్తనను ఉద్దేశించారని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఈ వివాదంపై తాజాగా స్పందించిన రవిబాబు, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు.నేను సోషల్ మీడియాలో లేను. నేను ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయలేదు. బన్నీ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఇండస్ట్రీలో సాధారణంగా జరుగుతున్న విషయాలపై మాత్రమే మాట్లాడాను అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో జరుగుతున్న నెగెటివ్ ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' ప్రమోషన్ల సమయంలో ఆయన ప్రవర్తనపై సోషల్ మీడియాలో పలు చర్చలు జరిగాయి. 'తగ్గేదేలే' అనే పాత్ర యాటిట్యూడ్‌ను బయట కూడా చూపిస్తున్నారని, కొంతమంది అది అహంకారంగా కనిపిస్తోందని విమర్శించారు.ముంబైలో జరిగిన ప్రెస్ మీట్లలో ఆయన బాడీ లాంగ్వేజ్, సమాధానాల తీరు కూడా ట్రోలింగ్‌కు గురైంది. అలాగే ఆయనను కలవాలంటే కఠిన ప్రోటోకాల్ పాటించాలన్న వార్తలు కూడా వైరల్ అయ్యాయి.వివాదాల్ని పక్కనబెడితే, రవిబాబు ప్రస్తుతం రేజర్ ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం ఒక సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.అడవి నేపథ్యంలో జరిగే ఈ కథలో, మనుషుల కంటే జంతువులే ఎక్కువ వివేకంతో ప్రవర్తిస్తాయనే కాన్సెప్ట్‌ను చూపించనున్నారు. ముఖ్యంగా సినిమాలో కనిపించే కుక్క పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ చిత్రానికి వైదీ సంగీతం అందించగా, 'ఫ్లయింగ్ ఫ్రాగ్స్' బ్యానర్‌పై రవిబాబు స్వయంగా నిర్మించారు. విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ డిజైన్ కూడా హైలైట్‌గా ఉండనున్నాయి.

## మళ్లీ బాలయ్యతో జతకట్టబోతున్న విద్యాబాలన్.. కొరటాల శివ సినిమాలో పవర్‌ఫుల్ రోల్!



నందమూరి బాలకృష్ణ మరియు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చీదీఖ 112 గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఒక కీలకమైన మరియు పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటి విద్యాబాలన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. గతంలో 'ఎన్టీఆర్ బయోపిక్' (కథానాయకుడు, మహానాయకుడు) చిత్రాలలో బసవతారకం పాత్రలో బాలయ్య సరసన మెరిసిన విద్యాబాలన్, దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాలో మాఫియా నేపథ్యంలో సాగే ఒక హై-వోల్టేజ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందని, అందులో బాలయ్య 'ఊరమాస్' అవతారంలో కనిపిస్తారని సమాచారం. ఆ ఎపిసోడ్‌లో ఆయనకు జోడీగా విద్యాబాలన్ పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని టాక్. యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఆగస్టులో షూటింగ్ ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా ఈ సినిమాను విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.



## సెయాన్' మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే డివైన్ ఫస్ట్ లుక్

వెర్సటైల్ స్టార్ శివకార్తికేయన్, దర్శకుడు శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో, కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న 'సెయాన్' కోసం చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన అమరన్ తర్వాత శివకార్తికేయన్ మరోసారి రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌తో కొలాబరేట్ కావడం విశేషం. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ విజయాన్ని అందుకున్న ఆ చిత్రంతో ఏర్పడిన క్రియేటివ్ జర్నీ ఇప్పుడు మరింత బలపడింది.

గ్రాండ్ రూరల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరోయిన్ గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్.. ట్రెడిషన్, డివైన్ వైబ్ మేళవింపుగా ఆకట్టుకుంటోంది. గాజుల షాప్ బ్యాక్‌డ్రాప్‌లో ఆమె కనిపించిన తీరు పాత్రలోని ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. మురుగన్ స్వామి ప్రతీకను గుర్తు చేస్తూ ఆమె కూర్చున్న తీరు మరింత ఆసక్తిని పెంచింది.

రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, శివకార్తికేయన్, ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ కలిసి పనిచేస్తున్న తొలి సినిమా కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేకగా నిలిచింది. తన ప్రత్యేకమైన మ్యూజికల్ స్టైల్‌తో, చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్‌తో పేరుగాంచిన సంతోష్ నారాయణన్ సంగీతం ఈ చిత్రానికి స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది.

రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ లెగసీ, టర్మరిక్ మీడియా విజన్ కలిసిన "సెయాన్" 2026లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాలలో ఒకటిగా నిలవనుంది. తారాగణం: శివకార్తికేయన్, భాగ్యశ్రీ బోర్సే

## 'అమరం' మూవీ ఇంటెన్స్ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్

తేజేష్ రాజన్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం అమరం, తిరుఅరుల్ కృష్ణన్ దర్శకత్వం దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ యాక్షన్ తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఓ ట్రైబల్ స్మగ్లర్, కిల్లర్, ఓ యువతి ప్రయాణం చుట్టూ తిరిగే కథ ఇది. ఎర్రచందనం స్మగ్లర్ల జీవనశైలి, వారు ఎదుర్కొనే కష్టాలు, ప్రమాదాలు, వారి ప్రపంచంలో దాగి ఉన్న వాస్తవాలను కూడా బలంగా ప్రతిబింబిస్తుంది. ఈస్ట్రన్ ఘాట్స్ నేపథ్యంగా తెరకెక్కిన ఈ సినిమా అక్కడి సామాజిక సమస్యలను కూడా బలంగా ప్రజెంట్ చేస్తోంది.వెస్ట్రన్ ఘాట్స్‌లో కూడా కీలక సన్నివేశాలను చిత్రీకరించగా, కడప పరిసర ప్రాంతాల్లో భారీ సెట్స్ నిర్మించారు. దాదాపు 200 మందికి పైగా పాల్గొన్న ప్రత్యేక యాక్షన్ బ్లాక్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. బాంబేకు చెందిన మార్షల్ ఆర్ట్స్ టీమ్ సహకారంతో మాస్టర్ మిరాకిల్ మైఖేల్ ఆధ్వర్యంలో మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తెరకెక్కించారు. లోతైన ప్రేమకథను సిట్యువేషనల్ యాక్షన్‌తో మేళవించి చిత్రాన్ని రూపొందించారు. తేజేష్ తొలి సినిమాకే అద్భుతమైన యాక్షన్ బ్లాక్స్‌లో నటించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కొడైకెనాల్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం డాల్ఫిన్ నోస్ వద్ద తెరకెక్కించిన ఒక కీలక సన్నివేశాన్ని ఆయన సింగిల్ టేక్‌లో పూర్తి చేయడం విశేషం. హీరోయిన్‌గా ఐరా అగర్వాల్ నటించగా, నాగినీడు, సాయి ధీనా, జార్జ్ మరియన్, సురేష్ చంద్ర మీనన్, హరీష్ పరాడి తదితరులు కీలక పాత్రలు పోషించారు.ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన తిరువరుల్ కృష్ణన్ గతంలో నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ వద్ద అసోసియేట్‌గా పనిచేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా, 'వడచెన్నై', 'అసురన్' చిత్రాలకు ఎడిటింగ్ చేసిన రామర్ ఎడిటర్‌గా వ్యవహరించారు. కొత్త సినిమాటోగ్రాఫర్ భరత్ విజువల్స్ అందించారు.ఈ చిత్రంలో ఐదు పాటలు ఉండగా, వాటికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బూపతి మాస్టర్ నృత్య దర్శకత్వం వహించారు. ఆయన రాజు సుందరం, ప్రభుదేవా మాస్టర్లకు సన్నిహిత సహాయ కుడిగా మంచి గుర్తింపు పొందారు. కొడైకెనాల్‌లో ఆర్ట్ డైరెక్టర్ జనా సర్ రూపొందించిన భారీ సెట్‌లో ఓ ప్రత్యేక ఫోక్ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ పాటలో కేరళకు చెందిన 60 మంది డ్యాన్సర్లు పాల్గొనడం విశేషం. మిక్కీ జే మేయర్ అందించిన ఈ ఫోక్ నెంబర్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వేర్వేరు సామాజిక వర్గాల నుంచి వచ్చిన ఓ జంట అనుకోని పరిస్థితుల్లో చేసే ప్రయాణం, ఆ ప్రయాణంలో ఎదురయ్యే సంఘటనలతో సినిమా ఉత్కంఠభరితంగా సాగనుంది.



## 'సతీ లీలావతి'లో డైరెక్టర్‌గా కనిపిస్తా.. ఆ సినిమాతో పోల్చొద్దు : లావణ్య త్రిపాఠి



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ లావణ్య త్రిపాఠి ఈ బ్యూటీ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సతీలీలావతి భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి) సినిమాలను తెరకెక్కించిన తాతినేని సత్య దర్శకత్వం ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మే 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా చేసిన చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది లావణ్య త్రిపాఠి. సతీ లీలావతి సినిమాను ఇప్పటికే చూశా. చాలా బాగుంది. సినిమాపై నాకు చాలా నమ్మకముంది. ప్రేక్షకులు ఎలాంటి ఫలితాన్నిస్తారో చూడాలంది లావణ్య త్రిపాఠి. సినిమా షూటింగ్ టైంలో నేను ప్రెగ్నెంట్ అని తెలిసిందే. కానీ మా టీం ఇచ్చిన సపోర్ట్‌తో సులభంగా షూటింగ్ పూర్తి చేశాను. ప్రతీ రోజూ షూటింగ్ పూర్తయ్యాక ఆస్పత్రికి వెళ్లి చెకప్ చేసుకుంటూ ఉండేదాన్ని. షూట్‌లో చిన్న చిన్న గాయాలవడం సాధారణంగా జరిగేదే కదా. ఈ కథ విన్నప్పుడు వరుణ్‌కు చెప్పాను. అప్పుడు ప్రెగ్నెంట్ అని నాకు తెలియదు. ఎలాంటి లక్షణాలు కూడా లేవు. షూటింగ్ కూడా అంత సులభమేం కాదని నాకు అర్థమైంది. ఈ సినిమా కోసం బరువు కూడా తగ్గాను. కానీ నాకు ఈ శక్తి ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. ఇక నుంచి ప్రెగ్నెంట్ అని తెలిస్తే మాత్రం షూటింగ్స్‌కు బ్రేక్ ఇస్తానంటూ చెప్పుకొచ్చింది. సతీలీలావతిలో తాను డైరెక్టర్ రోల్‌లో కనిపిస్తానని.. సినిమా చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుందని చెప్పింది లావణ్య త్రిపాఠి. సతీ లీలావతిలో చూపించినట్టుగా రిలేషన్స్ బయటిప్రపంచంలో ఉండవు. అలాంటి పరిస్థితి ఏ మహిళకు రాకూడదు. నేను ప్రెగ్నెంట్ కదా అని మూవీ స్క్రిప్ట్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ యాక్షణ్ సీక్వెన్స్‌లో మార్పులు చేశారు. తొలిసారి నేను యాక్షన్ సీక్వెన్స్ చేశాను. సినిమాలో కాలితో కొట్టే సీన్ ఒకటి చేసినప్పుడు ఇబ్బందిగా అనిపించిందని చెప్పుకొచ్చింది. ఇందులో సీనియర్ యాక్టర్ నరేశ్, వీటీవీ గణేశ్ అద్భుతమైన పాత్రలు పోషించారు. చాలా వినోదాత్మకంగా ఉంటుంది. ఈమూవీని కమల్ హాసన్ సతీ లీలావతితో పోల్చలేం కానీ ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుంది. అదొక క్లాసికల్ మూవీ. దాంతో ఈ సినిమాను పోల్చకూడదంది. సతీలీలావతి చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్ బాబు ఎం, రాజేష్ టి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com